ఎఆర్ సిబ్బందికి ఫైరింగ్‌లో శిక్షణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎస్‌పి వి. విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఎఆర్ పోలీసులకు గురువారం ఫైరింగ్‌లో శిక్షణ చేయించారు. అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో, ఎఆర్ అదనపు ఎస్‌పి బి. రమణయ్య పర్యవేక్షణలో నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్‌లో ఎఆర్ పోలీసులకు వివిధ రకాల తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. మొబలైజేషన్‌లో భాగంగా వార్షిక ఫైరింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం పెంచుకుందామని సూచించారు. అదనపు ఎస్‌పి ఫైరింగ్‌లో మెళకువలు వివరించారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఆర్ఐలు వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణలో ఎఆర్ పోలీసులు

'పది'లో మెరుగైన ఫలితాలకు కృషి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి, పరిరక్షణకు, రాబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి పాటుపడాలని డిఇఒ షేక్. షంషుద్దీన్‌కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. కడప డిఇఒగా కీలక సమయంలో బాధ్యతలు చేపట్టిన ఆయన్ను గురువారం డిఇఒ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ సంస్కరణల వల్ల ప్రభుత్వ విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని పేర్కొన్నారు. సంస్కరణలు ప్రయివేటు, కార్పొరేటు శక్తులకు ఊతమిచ్చినట్లుగా ఉన్నాయని తెలిపారు. బోధనారంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ అధ్యాపకులైన డిఇఒగా జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కొంతకాలంగా విద్యా క్షేత్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధికారులకు సమన్వయం కొరవడిందని, తత్ఫలితంగా ప్రభుత్వ విద్యా రంగం మెరుగైన ఫలితాలను సాధించలేకపోతున్నదని పేర్కొన్నారు. అధికారులు పాఠశాలల సందర్శన సమయంలో గుర్తించే చిన్న చిన్న లోపాలను స్నేహపూరిత వాతావరణంలో సరిదిద్దుకునే విధంగా ఉపాధ్యాయులతో చర్చించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, పాఠశాలల్లోని చిన్న చిన్న సమస్యలను స్నేహపూరిత వాతావరణం లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తేనే ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకంతో వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, జిల్లాలో విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, జిల్లా కార్యదర్శి ఏజాస్ అహమ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేదార్నాథ్, రామకేశవ, గాజులపల్లె గోపీనాథ్, బత్తుల చంద్రశేఖర్, మస్తాన్ బాష, అబ్దుల్ ఘని, పి.చంద్రశేఖర్, శివశంకర్, ప్రకాష్, వై.సురేష్ కుమార్, అస్రాఫ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

డిఇఒతో యుటిఎఫ్ నాయకులు

సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడండి

పాఠశాలల పునర్నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అందరికీ ఆమో దయోగ్యమైన విధానంలో ముగిసేలా చూడాలని ఎస్‌టియు నాయకులు పేర్కొన్నారు. డిఇఒగా బాధ్యతలు స్వీకరించిన షంషుద్దీన్‌ను ఎస్‌టియు నాయకులు కలిసి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 117 జీవో రద్దు తదనంతరం క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు, మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఎంపిక ద్వారా పాఠశాలల పునర్నిర్మాణ ప్రక్రియలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన విధానంలో ఈ ప్రక్రియ ముగిసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు, రమణ రెడ్డి, బాలగంగి రెడ్డి, రషీద్ ఖాన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ బాషా, సంగమేశ్వర్ రెడ్డి, రామ మోహన్, రాష్ట్ర, జిల్లా నాయకులు చెన్నకేశవరెడ్డి, సుబ్రహ్మణ్యం, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం

చింతకొమ్మదిన్నె : విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే చదువు ముఖ్యమని డిఇఒ శంషుద్దీన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథమెటిక్స్, సోషియల్, తెలుగు సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల సమాధానాలు చెప్పడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతిలో వెనకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి వారు ఉత్తీర్ణత అయ్యేలా ప్రణాళికలను తయారు చేసుకుని పరీక్షలకు సంసిద్ధులను చేయాలని తెలియజేశారు. వెనుకబడినటువంటి విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి బోధనా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సులభతర ప్రశ్నలను వారికి నేర్పించి పాస్ అయ్యేటట్లు చేయాలని చెప్పారు. ఆయనతోపాటు ఎపిసి నిత్యానంద రాజు, ఎంఇఒలు వెంకటరామిరెడ్డి ,రమాదేవి పాల్గొన్నారు.

సమస్యలు డిఎల్ఎస్ఎ దృష్టికి తీసుకురావాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప

ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. గురువారం కడప పట్టణం చిన్నచౌక్‌లోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాల హాస్టల్‌ను జడ్జి సందర్శించారు. వంట గదులను, వసతి గదులను, టాయిలెట్లను, ఫ్యాన్లు, లైట్లు పరిశీలించారు. తగినన్ని ఫ్యాన్లు లైట్లు లేకపోవడం గమనించి ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించారు. హాస్టల్లో ఉన్న వారికి అందుకున్న భోజనం సదుపాయాలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ పిల్లలు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలి అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. పిల్లల విద్యా , ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. విద్య విలువైందని క్రమశిక్షణతో అభ్యసించాలని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మొదలగు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.

హాస్టల్‌లోని వంట గదిని పరిశీలిస్తున్న జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

విజేతలతో కమిషనర్ మనోజ్‌రెడ్డి

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా నగరపాలక సంస్థ నిర్వహించిన స్పోర్ట్స్ మీటింగ్ మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. మున్సిపల్ స్టేడియంలో 100 మీటర్లు రన్నింగ్, 400 మీటర్లు రన్నింగ్, 4-400 మీటర్లు రన్నింగ్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మొదటిగా వాలీబాల్ ఆటతో ప్రారంభించారు. 736 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అనంతరం వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి స్థానంలో స్పోర్ట్స్ స్కూల్ నిలువగా, రెండో స్థానంలో విద్యా మందిర్ స్కూల్, మూడో స్థానంలో నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. వాలీబాల్ మహిళా విభాగంలో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ అగాడి స్ట్రీట్ కడప విద్యార్థులు రెండో స్థానం, మున్సిపల్ గవర్నమెంట్ మెయిన్ స్కూల్ మూడవ స్థానం నిలిచారు. 100 మీటర్ల మహిళ విభాగంలో మొదటి స్థానం ఎం.శ్రీలత రెడ్డి గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని 14.4 నిమిషాల్లో పూర్తి చేయగా, వేద వర్షిని స్పోర్ట్స్ స్కూల్ 14.5 సెకండ్లతో రెండవ స్థానాన్ని, జె.కీర్తన అంబేద్కర్ స్కూల్ 16.1 సెకండ్ తో మూడో స్థానాన్ని నిలిచారు. 100 మీటర్ల పురుష విభాగం లో బి.రాముడు స్పోర్ట్స్ స్కూల్ 12.1 సెకండ్ల తో మొదటి స్థానాన్ని కేటాయించారు. జె.తిమోతి గాంధీ నగర్ స్కూల్ 12.5 సెకండ్లతో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఎల్.జస్వంత్ రెడ్డి, కడప స్కూల్ 13.5 సెకండ్ల లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం 400 మీటర్ల రిలే పరుగు పందెంలో విద్యా మందిర్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ స్కూల్ సాలె నాగయ్య విద్యార్థులు రెండో స్థానాన్ని కైవసం చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నాగరాజు పేట విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. శుక్రవారం కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఎసిఎ స్టేడియంలో సాధన చేస్తున్న ఆంధ్ర, పంజాబ్ జట్ల క్రీడాకారులు

రేపటి నుంచి క్రికెట్ స్టేట్ మ్యాచ్‌లు

- తొలి మ్యాచ్ ఆంధ్ర, పంజాబ్

- కడపకు చేరుకున్న జట్లు

- స్టేడియంలో ముమ్మరంగా సాధన చేస్తున్న క్రీడాకారులు

ప్రజాశక్తి - కడప

కడపలోని వై.ఎస్.రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఈనెల 25 నుండి సి కె నాయుడు ట్రోఫీ క్రికెట్ స్టేట్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. తొలి మ్యాచ్ ఈనెల 25 నుంచి 28 వరకు ఆంధ్ర, పంజాబ్ జట్ల మధ్య నిర్వహిస్తారు. రెండవ మ్యాచ్ ఫిబ్రవరి నెల 1 నుండి 4వ తేదీ వరకు ఆంధ్ర, హిమాచల్ ప్రదేశ్ జట్ల మధ్య జరుగుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే ఆంధ్ర, పంజాబ్ జట్లు కడపకు చేరుకున్నాయి. గెలుపు కోసం ఇరు జట్లు ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. మ్యాచ్‌లకు అన్ని ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ సిద్ధం చేస్తోంది. వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియం మ్యాచ్‌లకు ముస్తాబవుతుంది.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజలను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ ఎన్.మనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్ విసిట్‌లో భాగంగా గురువారం రామరాజుపల్లి, దేవుని కడప, రాయల్ హాల్, పాతబస్టాండ్, అన్న క్యాంటీన్ ప్రాంతాలను ఇంజినీరింగ్, శానిటేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. రామరాజుపల్లి అహమదీయ నగర్ ప్రాంతం నుంచి వచ్చిన ప్రజల అర్జీలను పరిశీలించారు. రోడ్డు, డ్రెయినేజీ ఏర్పాట్ల కోసం డిఇఇ రాజేష్ తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. నిలువ ఉన్న నీటిని గల్ఫర్ ద్వారా తొలగించాలని శానిటేషన్ విభాగానికి సూచనలు ఇచ్చారు. ఇంటింటి చెత్త సేకరణ 100శాతం పూర్తి చేయడంపై మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దేవుని కడప రథోత్సవం సందర్భంగా ప్యాచ్ వర్క్, పార్ట్ హోల్స్ మరమ్మతులు చేయాలని డిఇఇ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పుష్కరిణి వద్ద డ్రెయినేజీ నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎఇ ప్రశాంత్‌కు సూచించారు. కార్యక్రమంలో ఇఇ నారాయణస్వామి, డిఇఇ రాజేష్, డాక్టర్ చంద్రశేఖర్, కిరణ్, చంద్రశేఖర్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ పుష్కరిణిని పరిశీలిస్తున్న కమిషనర్

నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ ముఖేష్ మీనా

కెవిలో పరాక్రమ్ దివస్

ప్రజాశక్తి - కడప

కేంద్రీయ విద్యాలయంలో గురువారం పరాక్రమ్ దివస్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మునేష్ మీనా, సిబ్బంది ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేశారు. కడప జిల్లా నుంచి వివిధ సిబిఎస్ఇ, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు నెట్‌ఫ్లిక్స్‌లో భారత్ హై హమ్ 5 ఎపిసోడ్‌లు చూపించారు. తర్వాత ఈ ఎపిసోడ్‌ల ఆధారంగా క్విజ్ పోటీ నిర్వహించారు. టాప్ 3 విజేతలు సర్టిఫికెట్లు, ట్రోఫీ, పతకాలు పొందారు మిగిలిన వారు డిజిటల్ సర్టిఫికేట్లు పొందారు.

'అన్నమాచార్య'లో చేతిరాతపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : అన్నమాచార్య యూనివర్సిటీలో గురు వారం జాతీయ చేతిరాత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేతిరాతపై అవగాహన సదస్సును టచ్ స్టోన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, గ్రాఫాలజిస్ట్ డాక్టర్ కాశిగారి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చేతిరాత ద్వారా వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. చేతిరాత అనేది కేవలం భావ వ్యక్తీకరణకు సాధనం మాత్రమే కాదని, అది మన భావాలు, మనసు స్థితి, వ్యక్తిత్వ లక్షణాలను ప్రతిబింబించే ఒక అద్దమని తెలిపారు. ప్రతి అక్షరం ఒక ముద్ర, ప్రతి పంక్తి ఒక గాథ అని తెలియజేశారు. గ్రాఫాలజీ అనేది చేతిరాతలోని చిహ్నాలు, అక్షరాలు, మరియు శైలులను విశ్లేషించి వ్యక్తిత్వ లక్షణాలను అర్థం చేసుకునే శాస్త్రమని, ప్రతీ అక్షరం మన మనసులోని భావాలకు దర్పణమని వారు పేర్కొన్నారు. కుడి వైపు వంగిన రాత భావోద్వేగపరుడు, మాన వత్వం ఎక్కువగా ఉంటుందని, ఎడమ వైపు వంగిన రాత ఆత్మవిశ్వాసం కలిగినవారు కానీ అప్రమత్తత అధికమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ ఒత్తిడి ఎక్కువగా ఉన్న రాత పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఉంటుందని, అలాగే కాంతి ఒత్తిడి సహజసిద్ధమైన భావాలు మరియు సున్నితత్వం కలిగి ఉంటుందన్నారు. చేతివ్రాత మానసిక శక్తిని, ఊహాశక్తిని పెంపొం దిస్తుందని, రాత మనం ఎలా ఆలోచిస్తున్నామో తెలుపుతుందని, గ్రాఫాలజీ ద్వారా మీరు మీ వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవచ్చన్నారు. రోజుకి కనీసం 10 నిమిషాలపాటు మీ ఆలోచనలను రాయాలని, మీ రాతను విశ్లేషించడం ద్వారా మీ బలాబలాలను అర్థం చేసుకోవచ్చని, గ్రాఫాలజీ ద్వారా వ్యక్తిత్వాన్ని మార్చవచ్చని విద్యార్థులకు సూచించారు. వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఇంతటి విలువైన, అమూల్యమైన చేతి రాత గురించి విద్యార్థులు అవగాహన పెంచుకొని ప్రయోజనాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పి.విజయ్ కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కడప సబ్ జైల్ వద్ద గోపాల్‌స్వామితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

- ఎమ్మెల్యే దాసరి సుధ

ప్రజాశక్తి - గోపవరం

అక్రమ కేసులు, అరెస్టులకు భయపడేది లేదని బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ పేర్కొన్నారు. బెయిల్ పై విడుదల అయిన బద్వేల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల్ స్వామిని ఆమె కడప సబ్ జైల్‌లో కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టిన అక్రమ కేసులకు అరెస్టయి రెండు నెలల నుండి కడప సబ్ జైలులో ఉన్న మున్సిపల్ చైర్మన్ గోపాల్ స్వామి గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు బెయిల్ పై విడుదలయ్యారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, ఆస్తుల ధ్వంసం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపో యారు. ఎల్లకాలం ఒకే ప్రభుత్వం ఉండదని అధికారులు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. ఆమె వెంట బద్వేల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, మున్సిపల్ జెసిఎస్ అధ్యక్షులు యద్దా రెడ్డి, జిల్లా సెక్రటరీ నాగేశ్వర్‌రావు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సత్యం, చెన్నయ్య, నాయకులు బర్రి రాజ యాదవ్, చరణ్, నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయం వైవీయూ విద్యార్థులకు వరం

- విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కడపఅర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయ ఎపిజె అబ్దుల్ కలాం గ్రంథాలయం వన్‌నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం సభ్యత్వాన్ని పొందిందని, విద్యార్థులకు గ్రంథాలయం ఒక వరమని ఇన్‌ఛార్జి విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ ఇ-జర్నల్స్ యాక్సెస్ పత్రాన్ని విశ్వవిద్యాలయ విసి ఆచార్య కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథ్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ లైబ్రరీ అసిస్టెంట్ డాక్టర్ డి. ప్రసాద్ రావు, ఆర్. విజయ కుమార్ అందజేశారు. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు స్కాలర్లు, పరిశోధకుల పరిశోధనా వ్యాసాలు, జర్నల్‌లను శోధించవచ్చన్నారు. విశ్వవిద్యాలయ అధికారులు గ్రంథాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చేసిన ప్రయత్నం వల్ల ఇందులో సభ్యత్వం లభించింది అని తెలిపారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులందరూ తమ విద్యా, వృత్తిపరమైన కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ విలువైన వనరును ఉపయోగించుకోవాలని సూచించారు.

రేపు కలెక్టరేట్ ఎదుట థాలి బజావో

ప్రజాశక్తి - కడప

పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి తమ కర్తవ్యాన్ని గుర్తు చేసే విధంగా, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయమని డిమాండ్ చేస్తూ ఈనెల 25న శనివారం ఉదయం 11-00 గంటలకు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట థాలి బజావో కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిసిసి అధ్యక్షులు విజయజ్యోతి పేర్కొన్నారు. ప్లేట్లు, స్పూన్లు చేతబట్టి పెద్ద శబ్దంతో నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని నిద్రలేపేలా 'సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్" నినాదంతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాలైన ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, మహిళా కాంగ్రెస్ విభాగాల నాయకులు, అసెంబ్లీ కో-ఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఉదయం 10:30 గంటలకు అందరూ కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్దకు రావాలని కోరారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న విజయజ్యోతి

రాజ్యాంగంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -గోపవరం

పిసిసి అధ్యక్షులు వై.ఎస్ షర్మిల పిలుపుమేరకు, బద్వేల్ మండలంలోని జై బాపు జై భీమ్ జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు ఎన్.డి. విజయజ్యోత ఆధ్వర్యంలో గురువారం బద్వేల్ మండలంలోని వివిధ కళాశాలల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. రాజ్యాంగం గురించి వివరిస్తూ, ముఖ్యంగా యువతరం చదువుకున్న ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అచ్యుతరాజు, బద్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగడాల నరసింహ , బి కోడూరు మండల నాయకులు గురప్ప ,గోపవరం మండల నాయకులు నరసింహ యాదవ్, బద్వేల్ మండలం నాయకులు సుధాకర్ రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- కడప అర్బన్

పేదల వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కడప నియోజకవర్గంలో ఆరుగురు లబ్ధిదారులకు రూ. 3,78,967 విలువగల చెక్కులను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అందజేశారు. సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

యువత మంచి ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి - కడప

యువత పొరపాట్లు చేయకుండా మంచి ప్రవర్తనతో మెలిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రిసోర్స్ పర్సన్ పి. గుణశేఖర్ అన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్)ఆధ్వర్యంలో గురువారం మైదుకూరులోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, కెజిబివి పాఠశాలలో 'వ్యక్తిత్వ వికాసం' పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చేస్తున్న పొరపాటుల గురించి వివరించారు. పొరపాట్లు చేసి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. వ్యక్తిత్వాన్ని ఎలా పెంపొందించుకోవాలో సోదాహరణంగా వివరించారు. డిగ్రీ పూర్తి అయిన తరువాత వారి సంబంధించిన ఉపాధి అవకాశాలు అనగా సివిల్స్, సైనిక దళం మొదలగు వాటి గురించి కూలంకుషంగా తెలియజేశారు. యువత చెడు స్నేహాలకు, రాష్ డ్రైవింగ్, ఆన్‌లైన్ గేమింగ్, సోషల్ మీడియా/ మూవీస్, లవ్, కమ్యూనిటీ ఇంటరెస్ట్స్, తప్పుడు ప్రవర్తన మొదలగు వాటి పై అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో ఇరు పాఠశాలల విద్యార్థులు దాదాపు 431 మందితో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి . రామ్‌మోహన్, వై. విజయ, స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, సిబ్బంది టి. నాగయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్ గుణశేఖర్ పెళ్లై

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - కడప

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్ ఆధ్వర్యంలో గురువారం కడప నగరంలోని స్కూళ్లు, కళాశాల వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతోంది అన్నారు. ఎంతో కీలకమైన కుల జనగణనను తగిన విధంగా నిర్లక్ష్యం చేయడం దేశంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల ప్రస్తుత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి ప్రధాన అడ్డంకిగా మారింది అన్నారు. మోదీ ప్రభుత్వం దేశ ఆస్తులను ఆదానీకి అప్పగించిందని ఆరోపించారు. విమానాశ్రయాలు, సముద్ర పోర్టులు, తినుబండారాల నూనెలు, సిమెంట్, బొగ్గు, రైల్వే లైన్లు, రక్షణ రంగాలు వంటి వాటిని ప్రయివేటీకరించి కార్పొరేట్ సంస్థలకు తక్కువ ధరకు విక్రయించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఇలాంటి ఉద్యమాలు మరింత బలంగా కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నగర డివిజన్ ఇన్‌ఛార్జులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న అఫ్జల్‌ఖాన్

ఆరోగ్య వివరాలను తెలుసుకుంటున్న డిఎంహెచ్ఒ నాగరాజు

ఆరోగ్య పరీక్షలు తప్పక చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు, ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు తప్పక వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత వ్యాధికి గురైన వారిని గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. భోజనం చేసే ముందు చేతుల శుభ్రత తప్పక పాటించాలన్నారు. వైద్య సిబ్బంది చేతుల శుభ్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అయేషా సుల్తాన్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్, ప్రోగ్రాం మేనేజర్ నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవిఐ వెంకటప్రసాద్

మైనర్లు వాహనాలు నడపడం చట్ట వ్యతిరేకం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మైనర్లు వాహనాల నడపడం చట్ట వ్యతిరేకమని ఎంవిఐ వెంకటప్రసాద్ తెలిపారు. 36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంవిఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనం నడిపే వారు లైసెన్స్, వాహన పత్రాలను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే మన ప్రాణాలను కాపాడుకోగలమని ఆర్‌టిఒ మురళీధర్ పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌టిఒ మురళీధరన్, ఎంవిఐలు రవీంద్రనాయక్, హేమకుమార్, ఆర్టఇసి డిఎం మల్లికార్జునరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎం.భాస్కర్ అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలు, ప్రాణనష్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. టూ వీలర్ వాడే విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కళాశాల కో-ఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కళాశాల యాజమాన్యం పృథ్వీ నారాయణ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ దావీద్, మౌనయ్య, శారద భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

పశుపోషకులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని గాంధీ నగరంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. చిన్నగురువలూరు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.సుదర్శన్‌రెడ్డి వైద్యశిబిరం నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సీజన్‌లో సంకర జాతి ఆవులకు పాడి రైతులు పిడుదులు, గోమారి రాకుండా చూసుకోవాలన్నారు. జోరీగల బెడద ఎక్కువగా ఉంటే మందు పిచికారి చేసుకోవాలని సూచించారు. 47 పశులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 14 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 39 పశువులు సాధారణ చికిత్సలు, 118 పశువులకు నట్టల నివారణ మందులు తాపించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శివ, సోహైల్, సిద్దయ్య, దేవ పాల్గొన్నారు. **ముద్దనూరు :** గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించి, పశువులకు వైద్యం అందించినట్లు కొత్తపల్లె పశువైద్యాధికారి వాసా శ్రీనివాస, వేల్పుచెర్ల పశు వైద్యాధికారి హిమబిందు తెలిపారు. పెనికలపాడు, యామవరం గ్రామాల్లో గురువారం వాసా శ్రీనివాస, హిమబిందు ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No. 64/2024

Jarugu Venkata Subbaiah, S/o Pedda Subbanna, aged about 80 years, Hindu, residing at D.No.6/113-1, Nandimandalam Village, Pendlimarri Mandal, YSR Kadapa Dist.

...Petitioner/Debtor

Vs

1.P.Dhanunjaya, S/o P.Subbaiah, Nandimandalam
2. Kompala Veera Prasad, S/o K.Veeranna, Nandimandalam
3. Shaik Vadla Noor Basha, S/o S.Fakruddin, Nandimandalam
4. Shaik Abdul Vahab, S/o S.Fakruddin, Nandimandalam
5. Dasari Ganganna, S/o D.Bala Subbaiah, Nandimandalam
6. Draksham Chalapathi, S/o D.Venkatappa, Nandimandalam
7. Alidena Mangamma, W/o Pullaiah, Nandimandalam
8. K.Anjanamma, D/o Y.Naramma, Nandimandalam
9. Patan Sabjan, S/o Mastanvalli, Nandimandalam
10. Peram Samba Siva Reddy, S/o Mastanvalli, Nandimandalam
11. Bhoosam Veeranjaneyulu, S/o Venkata Narasaiah, Nandimandalam
12. Kovvuru Venkata Ramana, S/o Rama Subbaiah, Nandimandalam
13. Balaiahagaripalli Pedda Venkata Subbaiah, S/o Not Known, Nandimandalam
14. Shaik Khathija, W/o Rahiman, Nandimandalam
15. Gandikota Chandra Sekhar, S/o Subbarayudu, Nandimandalam
16. Shaik Madar Bee, W/o Mabu, Nandimandalam
17. Shaik Mahaboob Basha, S/o Dastagiri, Nandimandalam
18. V.Sreedhar Reddy, S/o Sree Rami Reddy, Vempalli
19. Shaik Ally, S/o Dastagiri Saheb, Nandimandalam
20. Shaik Abdul, S/o Not Known, Nandimandalam
21. Vara Krishna Reddy, S/o Vara Venkata Reddy, Nallaiahgari Palli

...Respondents No 1 to 21/ Creditors

GENERAL NOTICE

పై I.P. పిటిషన్‌లో పిటిషనరుకు ఎలాంటి ఆస్తులు లేవు పిటిషనరు పై తెలిపిన రెస్పాండెంట్స్ వారికి అప్పులు ఉన్నందు వలన పిటిషనరుకు అప్పులు తీర్చుటకు శక్తి లేనందువలన పై తెలిపిన కోర్టు నందు Insolvency Petition దాఖలు చేసి వున్నారు. సదరు I.P. Caseలో రెస్పాండెంట్స్ మరియు ఎవరికైనా అప్పుదారులకు I.P. Caseలో చేర్చని యడల మీ హాజరు నిమిత్తమై 05.02.2025వ తేదికి వాయిదా వున్నది. కావున ఆ దినం ఉ॥ 10.30లకు మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షంలో పై తెలిపిన ఐపి దావాను పై తెలిపిన కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు.

షెడ్యూలు : పిటిషనరు మొత్తం అప్పులు రూ. 41,70,000/-
ఆస్తులు : నిల్.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

P. RAMA CHANDRA REDDY B.Com., B.L.,
Advocate,
PRODDATUR. Cell: 9908548965.

సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్వాతంత్ర్య సమరయోధుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తన సైన్యంతో గడగడలాడించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని, ఆయన స్ఫూర్తితో కడప ఉక్కు కోసం యువత పోరుబాట పట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ పిలుపునిచ్చారు. గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్, నాయకులు సురేంద్రరెడ్డి, రమేష్, సూరి, రాఘవ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో కడప ఉక్కు కోసం యువత పోరుబాట పట్టాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్‌రాజ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు మేరీ కుమార్, కార్యదర్శి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు రమేష్, చిన్న, వెంకటేష్ పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి ఆధ్వ ర్యంలో నేతాజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్‌లు హాల్ గంగాధర్ రెడ్డి, హఫీజ్, నూర్ బాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య, కౌన్సిలర్‌లు గండి రాము, ఖాదర్, కో - ఆప్షన్ చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి, రాయుడు, మొహమ్మద్, మెకానిక్ శేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు. **ఖాజీపేట :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండు కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ విభాగం నాయకులు హాజీగౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా మాజీ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, ఖాజీపేట ఎంఎటిసి-2 సభ్యులు డాక్టర్ ఫయాజ్, షేక్ ఇస్మాయిల్, చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు. **వేంపల్లె :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సమర యోధుడు, సాహస వీరుడని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేం పల్లెలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనం గా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి తులసిరెడ్డి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, అమ ర్నాథ్‌రెడ్డి, రవి, వేమా నాగరాజ, బద్రీనాథ్, చిన్నకొట్ల శేఖర్ పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ఘనంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. రెండు చోట్ల వేర్వేరుగా టిడిపి నేతలు వేడుకలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. **ఖాజీపేట :** యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన కార్యక్రమాన్ని టిడిపి అభి మానులు, నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్ కత్తిరించి ప్రజలకు పంచిపెట్టారు. మండల టిడిపి సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టెం శ్రీరాముల యాదవ్, టిడిపి నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రాము యాదవ్, పుల్లారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ యేసు పాదం, నాయకులు రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో అజ్జిగుట్టి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. **జమ్మలమడుగు రూరల్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఇన్‌ఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు సింగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, బిర్రు సంతోష్, నాగేంద్ర యాదవ్, పొన్నతోట బ్రదర్స్, రామయ్య, సుధీర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, జింకల బాషా, ఐఎల్ చిన్న, నవీన్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **వేంపల్లె :** రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఎమెల్సీ, బిటెక్ రవి వర్గీయులు టిడిపి నేతలతో కలిసి వేర్వేరుగా నిర్వహించారు. గండి రోడ్డులోని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఆర్‌వి రమేష్, మాజీ ఎంపిటిసి జివి రమణ ఆధ్వర్యంలో పెద్ద కేక్ కట్ చేశారు. టిడిపి కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్సీ కార్యాలయంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. బిటెక్ రవి వర్గీయులు పులివెందుల రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎస్పీ జయచంద్రారెడ్డి, డాక్టర్ డివి సుబ్బారెడ్డి, మల్లంగి గోపాల్‌రెడ్డి, మల్లంగి భాస్కర్‌రెడ్డి, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, ఇడుపులపాయ పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్, మహమ్మద్ ఇనాయతుల్లా, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. **కాశినాయన :** మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను పోరుమామిళ్ల పట్టణంలో మండలం టిడిపి నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలాయపల్లె కృష్ణారెడ్డి, జయరాంరెడ్డి, నరసింహారెడ్డి, పోలిరెడ్డి, మహబూబ్ బాషా, నర్సిరెడ్డి, సద్దాం, సత్యనారాయణ, నవీన్ చౌదరి, మల్లికార్జున్, వెంకటేష్ పాల్గొన్నారు. **కడప :** తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మడక చక్రధర్, మడక చక్రధర్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, రవి, ఆరవేటి పల్లి చంద్రఓబుల్‌రెడ్డి, మాస కోదండరాం, జయకుమార్, కొండా సుబ్బయ్య, మహేష, మహాదేవరెడ్డి, హనుమంతు, వర్ర ప్రభాకర్, హబీబుల్లా, ప్రసాద్, వెంకటేష్, శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** మండలంలోని శ్రీ కోదండ రామాలయం, బజారు సాయిబాబా గుడి దగ్గర పోటా పోటీగా టిడిపి నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు రామాలయం దగ్గర టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి మండల టిడిపి కార్యదర్శి బొబ్బిలి రాయుడు, కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ ఆధ్వర్యంలో భారీ కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కల్లుగీత కార్మిక సంఘం డైరెక్టర్ కొమర వెంకటనర్సయ్య, వెంకటేశ్వర పాల్గొన్నారు. **కడప అర్బన్ :** టిడిపి కువైట్ ఎన్ఆర్ఐ ఉపాధ్యక్షులు షేక్ రహ్మతుల ఆధ్వర్యంలో లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కడప పాత రిమ్స్‌లోని అల్‌షిఫా మానసిక విభిన్న ప్రతిభావంతులు పునరవాస కేంద్రంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మసాపేట శివ, రాఘవ, అంజి, సునీత, జయకుమార్, లోకేష్, అనిల్, విశ్వనాథ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా యువనేత మంత్రి లోకేష్ ఆదిశగా అడుగులు వేస్తున్నారని ప్రభుత్వ విప్ మాధవి, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో లోకేష్ జన్మదిన వేడుకను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆలంకాన్‌పల్లె లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఆయన కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, రోహిత్ రెడ్డి, భద్రయ్య, స్వర్ణలత నిర్మల పాల్గొన్నారు. **నోట్‌పుస్తకాలు పంపిణీ :** లోకేష్ జన్మదిన సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ రామనపల్లి ప్రభుత్వం ఉర్దూ స్కూల్‌లో పిల్లలకు నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉర్దూ టీచర్ దిల్ షాద్ బేగం, మన్సూర్ సిద్దయ్య, ఖాదరయ్య పాల్గొన్నారు. **కమలాపురం టౌన్ :** లోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి, ఖాదర్‌బాషా, నరసింహారెడ్డి, రామసుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దివాకరరెడ్డి పాల్గొన్నారు.

కాశినాయన : కేక్ కట్ చేస్తున్న బసిరెడ్డి రవీంద్రారెడ్డి

బిసి రాయితీ రుణాలపై సరైన స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

బిసి రాయితీ రుణాలపై సరైన స్పష్టత ఇవ్వడంతోపాటు అర్హు లైన నిరుద్యోగ, యువత, ప్రజలందరికీ తక్షణమే బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని ఏపి రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు కోరారు. ఆమేరకు ఆయన గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బిసి కులాల్లో చాలావరకు నిరుద్యోగ యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మీద ఆధారపడుతూ జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్దిష్టమైన నిర్ణయం తీసుకొని సబ్సిడీ రుణాలు ఆయా బ్యాంకుల ద్వారా మంజూరు చేయించాలన్నారు. దళారుల చేతిలో బాధితులు ఇబ్బంది పడకుండా బిసి కార్పొరేషన్ వ్యవస్థ పకడ్బందీగా వ్యవహరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారిక కార్యాలయంలోనే ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. స్పందించిన డైరెక్టర్ మాట్లాడుతూ వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీం సభ్యులు రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

డైరెక్టర్‌కు వినతిపత్రమిస్తున్ననాగరాజు

CHANGE OF SURNAME

I **GULAB TAJUDDIN** (Old name) Son of GANTA MAHABOOB SAHEB, Resident of 9/162, Bhagath Singh Colony, Beside Yaseen Masjid, Utukuru, C.K. Dinne(M), YSR District, is hereby declared that I have changed my surname as **GANTA TAJUDDIN** (New Name) hereafter call all purpose in Future.

ఇసి గంగిరెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మామ డాక్టర్ ఇసి గంగిరెడ్డి సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. ఇసి గంగిరెడ్డి జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస థియేటర్ సమీపంలో శేఖర్ మెకానిక్ షెడ్‌లో ఏర్పాటు చేశారు. మున్సి పల్ చైర్మన్ వరప్రసాద్ గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కున్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మునిసిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వైసిపి పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, వైసిపి నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

I.A.No. 642/2023
I.A.No. 64/2020
I.P.No. 18/2017

లేవాక వెంకటసుబ్బారెడ్డి,S/o వెంకటరెడ్డి, డోర్‌నెం.7/426-9, సరస్వతి విద్యామందిర్ రోడ్డు, వైఎమ్ఆర్ కాలని, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

...పిటిషనరు/రెస్పాండెంట్ నెం.1

Vs

2. వల్లంకొండ శ్రీక్రిష్ణ సత్యనారాయణ, S/o పెద్ద నందయ్య, వయస్సు 66 సం॥రాలు, వ్యాపారం వలన జీవనం, R/o D. No.3/940, YMR కాలని, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
3. ది అఫిషియల్ రిసీవర్, కడప టౌన్, కడప జిల్లా.

...రెస్పాండెంట్స్

నోటీసు

పై నెంబరు పిటీషన్‌ను పై పిటీషనరు రెస్పాండెంట్స్ అయిన మీపై, పై కోర్టు వారు 1.7.22వ తేదీన సాలించినట్టి ఎక్స్‌పార్టీ ఆర్డరును రద్దుకోరి పై I.A.ని దాఖలు చేసి ఉన్నాడు. అట్టి I.A. నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టు యందు 20.02.2025వ తేదీన హాజరయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలయును.లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C. VARADARAJULU
Advocate,
PRODDATUR.

ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

I.A.No. 643/2023
I.A.No. 64/2020
I.P.No. 18/2017

వల్లంకొండ శ్రీక్రిష్ణ సత్యనారాయణ, S/o పెద్ద నందయ్య, వయస్సు 66 సం॥రాలు, వ్యాపారం వలన జీవనం, R/o D. No.3/940, YMR కాలని, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

...పిటిషనరు/రెస్పాండెంట్ నెం.1

Vs

2.లేవాక వెంకటసుబ్బారెడ్డి,S/o వెంకటరెడ్డి, డోర్‌నెం. 7/426-9, సరస్వతి విద్యామందిర్ రోడ్డు, వైఎమ్ఆర్ కాలని, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.
3. ది అఫిషియల్ రిసీవర్, కడప టౌన్, కడప జిల్లా.

...రెస్పాండెంట్స్

నోటీసు

పై నెంబరు పిటీషన్‌ను పై పిటీషనరు రెస్పాండెంట్స్ అయిన మీపై, పై కోర్టు వారు 1.7.22వ తేదీన సాలించినట్టి ఎక్స్‌పార్టీ ఆర్డరును రద్దుకోరి పై I.A.ని దాఖలు చేసి ఉన్నాడు. అట్టి I.A. నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టు యందు 20.02.2025వ తేదీన హాజరయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

T.PADMAJA, M.Com.,L.L.B.,
Advocate,
PRODDATUR.

మంచి వ్యక్తిగా మెలగాలంటే సాంఘిక శాస్త్రం చదవాలి

ప్రొద్దుటూరు : సమాజంలో ఒక మంచి వ్యక్తిగా మెలగాలంటే సాంఘిక శాస్త్రాన్ని చదవాలని ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షను స్థానిక పియస్ఆర్ ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించారు. నేతాజి సోషియల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 150 పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఉపవిద్యాశాఖాధికారి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే కాకుండా జీవితంలో స్థిర పడాలంటే సాంఘిక శాస్త్రం అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. ఎంఇఒ శోభారాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. మైలవరం ఎంఇఒ చిట్టిబాబు మాట్లాడుతూ 150 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరు కావడం గొప్ప విషయమన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు గురుకుమార్, కన్వీనర్ భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్, ప్రధానోపాధ్యాయులు పద్మనాభరాజు, నరసింహులు, కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, బాబాసాహెబ్, గౌరీలత, సావిత్రి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగంగా మహిళలకు రుణాలు ఇప్పించేందుకు మండల కేంద్రాలలో యానిమేటర్లను నియమించాలని సిఐటియు గౌరవ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు జి.ఏసుదాసు, ఎ.వినయ్ కుమార్ కోరారు. గురువారం మైలవరం మండలం ప్రాంతంలోని స్త్రీ శక్తి మహిళా భవనం పరిసరాల్లో వారు మాట్లా డుతూ మహిళలం దరితో గ్రామ, పట్టణాల్లో డ్వాక్రా సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి ఎస్‌హెచ్‌జిల ద్వారా బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించి, మళ్లీ కట్టించడంలో యానిమేటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారికి కనీస గౌరవ వేతనం గత 7 నెలల నుంచి విడుదల కాలేదన్నారు. వెంటనే గౌరవ వేతనాలను మంజూరు చేయాలని అధికారులను కోరారు. కూటమి ప్రభుత్వంలో అయినా వారికి కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా భద్రత కల్పించాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ కల్పించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందితో సమానంగా చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు ఏసుదాసు

విద్యార్థులకు కరపత్రాన్ని అందిస్తున్న ధృవకుమార్ రెడ్డి

రాజ్యాంగం కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, పులివెందుల మండలశాఖ అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక కళాశాలల్లో రాజ్యాంగం గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, తుపల్లి రాజారెడ్డి, వినోద్ కుమార్‌రెడ్డి, చందుకుమార్, సాయికుమార్ పాల్గొన్నారు

నువ్వు పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నువ్వు పంటపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఎదుగుదలలేని నువ్వు పంటను పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని కడప కెవికె కో-ఆర్డినేటర్ వీరయ్య పేర్కొన్నారు. మండలంలోని రావులకొలనులో రైతు మహేశ్వర్‌రెడ్డి పొలంలో గడ్డి మందు పిచికారి కారణంగా ఎదుగుదల లేకుండా ఉన్న నూగు పంటను గురువారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ క్షుణ్ణంగా పరిశీలించి విత్తనాలు కారణమా లేక గడ్డి మందు పిచికారి చేయడం వలన పంట ఎదుగుదల లేకుండా పోయిందా అని నివేదికలో పేర్కొం టామన్నారు. గడ్డి మందు ల్యాబ్ రిపోర్ట్, తమ నివేదిక ఆధారంగా డీలర్‌పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ అంకయ్య కుమార్, శాస్త్రవేత్తలు భగవత్ ప్రియ, మాధురి, ముద్దనూరు వ్యవసాయ శాఖ ఎడి వెంకటసుబ్బయ్య, రావులకొలను రైతు సేవ కేంద్రం అసిస్టెంట్ దీపిక పాల్గొన్నారు.

సరుకులను అందజేసిన విద్యుత్ సంఘం నేతలు

అనాథాశ్రమానికి సరుకులు అందజేత

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథాశ్రమానికి కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం గురువారం సరుకులను వితరణ చేసింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కె.రమేష్, కార్యదర్శి జి.నాగశేషారెడ్డి మాట్లాడుతూ అనాథ వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులను చేరదీసి వారి ఆలనాపాలనా చూడడం గొప్ప విషయమ న్నారు. తమ సంఘం తరపున రూ.31వేలు విలువ చేసే నిత్యావసర సరు కులను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఎన్. నరసింహులు, ప్రొద్దుటూరు విద్యుత్ శాఖ డిఇ కె.వి.రమణారెడ్డి, ఎర్ర గుంట్ల ఎడి కిరణ్, ఎఇ వి. ప్రియదర్శన్‌రెడ్డి, సంఘం పూర్వ కార్యదర్శి బర్నబసు, చలపతి, కమిటీ సభ్యులు పి.పరశురాం, మధుసూదన్‌రెడ్డి, ఎస్. బాలకొండయ్య, సి.గంగాధర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

గత వారం రోజులుగా మైసూర్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యతలో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నవీన్, అధ్యాపకుడు డాక్టర్ పివి కృష్ణారెడ్డి ప్రతిభ కనబరిచారు. మైసూర్‌లో జనవరి 16 నుండి 22 వరకు నిర్వహించారు. ఇందులో గ్రూప్ డాన్స్‌లో మంచి ప్రతిభ కనపరిచారు. కార్యక్రమంలో వాలంటీర్స్ మన రాష్ట్ర సంస్కృతి, నాగరికత, వైభవాన్ని వివిధ నృత్య రూపంలో, ప్రదర్శనలు, పాటలు, ఆటల ద్వారా వివిధ రాష్ట్రాలకు పరిచయం చేశారని ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. యోగివేమన విశ్వ విద్యాలయ విద్యార్థులు గ్రూప్ డాన్స్, సోలో డాన్స్, పాటల పోటీలలో మంచి ప్రతిభ కనబరచటం ద్వారా బహుమతులను అందుకున్నారన్నారు. అనంతరం ఉత్తమ కార్యక్రమ అధికారి డాక్టర్ పివి కృష్ణారెడ్డి, వాలంటీర్ నవీన్‌ను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, సీనియర్ అధ్యాపకులు సుబ్బరాయుడు, రాధారామ్, రామేశ్వర్‌రెడ్డి, అయ్యవారు రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి ఉన్నారు.

ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకుంటున్న ప్రోగ్రాం ఆఫీసర్, వాలంటీర్